



EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
బుధవారం
15 మే 2024
పేజీలు: 02




## పాయింట్స్ టేబుల్

| | టీమ్ | ఆడినవి | గెలిచినవి | ఓడినవి | రన్ రేట్ | పాయింట్స్ |
|---|---|---|---|---|---|---|
| Qualifed | కోల్‌కతా | 13 | 9 | 3 | 1.42 | 19 |
| | రాజస్తాన్ | 12 | 8 | 4 | 0.34 | 16 |
| | చెన్నై | 13 | 7 | 6 | 0.52 | 14 |
| | హైదరాబాద్ | 12 | 7 | 5 | 0.40 | 14 |
| | ఢిల్లీ | 14 | 7 | 7 | -0.37 | 14 |
| | బెంగళూరు | 13 | 6 | 7 | 0.38 | 12 |
| | లక్నో | 13 | 6 | 7 | -0.78 | 12 |
| Eliminated | గుజరాత్ | 13 | 5 | 7 | -1.06 | 11 |
| | ముంబై | 12 | 4 | 8 | -0.21 | 8 |
| | పంజాబ్ | 12 | 4 | 8 | -0.42 | 8 |

## నేటి మ్యాచ్

రాజస్తాన్ X పంజాబ్

గుహవాటి, రా.7.30


### తెలంగాణలో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై

# ప్రధాన పార్టీలన్నీ ఫోకస్

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినా మరో ఎన్నికకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. అదే ఈ నెల చివరన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మూడు జిల్లాల నేతలతో మూడు పార్టీలు ముమ్మర కసరత్తు ప్రారంభించి.. పట్టభద్రుల స్థానంపై పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సమరం సమాప్తమైన ఎన్నికల మోడ్ మాత్రం పోలేదు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి చింతపండు నవీన్ మల్లన్న, బిఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బిజెపి తరపున ప్రేమెందర్ రెడ్డి బరిలో ఉన్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు గట్టిగా చేస్తోంది. ఈ నెల 27 న ఎమ్మెల్సీ బై పోల్ జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రధాన పార్టీలు పని ప్రారంభించాయి.బిఆర్ఎస్‌కు సిట్టింగ్ సీట్ కావడంతో ఎలాగైన తిరిగి దక్కించుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఖమ్మం వరంగల్ నల్గొండ్ జిల్లా నేతలతో సమావేశమై వ్యూహ రచన చేశారు. ప్రచార, సమన్వయ బాధ్యతలు కీలక నేతలకు అప్పగించి పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు ప్లాన్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం పడకుండా.. లోక్ సభ ఎన్నికల ప్రచార జోష్ తో ఎమ్మెల్సీ ప్రచార వ్యూహాలను కేటీఆర్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 12 రోజుల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పట్టభద్రులతో సమావేశాల నిర్వహకు స్కెచ్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్




అదే ఊపుతో ఈ ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లా నేతలతో రివ్యూ చేశారు. ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో పాల్గొని గెలిపించే బాధ్యతను వారికి అప్పగించారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని నేతలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రచార వ్యూహాలను పక్కాగా అమలు చేసి విజయబావుటా ఎగురవేయాలని కాంగ్రెస్ స్కెచ్ వేసింది. మరోవైపు బిజెపి సైతం ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవాలని ఊవ్విళ్లూరు తోంది. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పూర్తిగా ఉప ఎన్నికపైనే ఫోకస్ చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఆర్గనేజేషనల్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ మూడు జిల్లాల నేతలు, రాష్ట్ర స్థాయినేతలతో ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జరుగుతున్న మూడు జిల్లాల అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రాష్ట్రనేతలను ఇన్ చార్జులుగా నియమించారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి ఎంతో పాజిటివ్ ట్రెండ్ వచ్చిందని.. గొప్ప ఫలితాలు రాబోతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. అదే పాజిటివిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మొత్తంగా మూడు పార్టీలు లోక్ సభ ఎన్నికల తర్వాత మూడు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక టార్గెట్ గా కార్యచరణలో బిజీ అయిపోయాయి. మరి పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.




## డబుల్ ఇస్మార్ట్ టీజర్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ డబుల్ ఇస్మార్ట్. ఈ చిత్రం ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కుతోంది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. నేడు రామ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రం టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. 85 సెకన్ల నిడివి తో ఉన్న టీజర్ మాస్ ఆడియెన్స్ కి సిసలైన ట్రీట్ అందించింది అని చెప్పాలి. రామ్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ ను హామీ ఇస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మరోసారి సినిమాకి హైలైట్ అని టీజర్ ను చూస్తే తెలుస్తుంది. పూరీ జగన్నాథ్ మార్క్ డైలాగ్స్ తో టీజర్ నిండి ఉంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్ పాత్రలో నటిస్తుండగా, కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తుంది. పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కానున్న ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## రాజస్థాన్ గనిలో చిక్కుకున్న 15 మంది సురక్షితం

రాజస్థాన్‌లోని హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ కంపెనీ గనిలో చిక్కుకున్న 15 మందిని రక్షించారు. నీమ్ కా థానా జిల్లాలో ఉన్న కోలిహన్ గనిలో గత రాత్రి నుంచి 15 మంది ఉద్యోగులు చిక్కుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున వారిని రక్షించినట్లు అధికారులు చెప్పారు. మంగళవారం రాత్రి గనిలో ఆ 15 మంది చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగులను తీసుకువెళ్లే వర్టికల్ లిఫ్ట్ కూలడంతో ఈ ఘటన జరిగింది. గాయపడ్డ వారిలో ముగ్గుర్ని ఆస్పత్రికి తీసుకువెళ్లినట్లు డాక్టర్ మహేంద్ర సింగ్ తెలిపారు. ఇక మరో 12 మందిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్స్‌ను వేగవంతం చేయాలని రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ అధికారులను ఆదేశించారు. కోలిహన్ గనిలో ఉన్న లిఫ్ట్ రోప్ తెగిపోవడం వల్ల కార్మికులు గనిలోనే చిక్కుకుపోయారు.



## మాజీ మంత్రి అఖిలప్రియ బాడీగార్డ్‌పై హత్యాయత్నం

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాడీగార్డ్ నిఖిల్‌పై హత్యాయత్నం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. అఖిలప్రియ ఇంటి ముందు నిఖిల్ నిలుచుని ఉండగా.. కారుతో దుండగులు ఆయన్ను ఢీకొట్టారు. అనంతరం ముగ్గురు వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేశారు. నిఖిల్ వారి నుంచి తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి వెళ్లిపోయారు. తీవ్రగాయాలతో ఉన్న అతడిని నంద్యాల లోని ఆస్పత్రికి తరలించారు. గతంలో నంద్యాలలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో తెదేపా నేత ఏవీ సుబ్బారెడ్డిపై నిఖిల్ దాడి చేశాడు. ఈ నేపథ్యంలోనే ఆయన వర్గీయులు తిరిగి దాడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నేతల ఇళ్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏవీ సుబ్బారెడ్డి, చంద్రతో పాటు మరో నలుగురిపై ఆళ్లగడ్డ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



## పల్నాడు రోడ్డు ప్రమాదంలో 6కు పెరిగిన మృతుల సంఖ్య

పల్నాడు రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 6కు పెరిగింది. గాయపడిన 20 మందిలో మరో వ్యక్తి మరణించడంతో ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు మరణించినట్లయ్యింది. ఓటు వేసేందుకు సొంతూరుకు వెళ్లిన 40 మంది ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా.. వారు ప్రయాణిస్తున్న బస్సును కంకర టిప్పర్ ఢీకొట్టింది. ఆ వెంటనే టిప్పర్‌లో మంటలు చెలరేగి బస్సుకు కూడా అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవదహనయ్యారు. బస్సులోంచి కిందకు దిగేలోపే మంటలు అంటుకోవడంతో కాలిపోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. పల్నాడు జిల్లా చిలూకలూరిపేట మండలంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.




## పల్నాడు జిల్లాలో 144 సెక్షన్

పోలింగ్ సందర్భంగా పల్నాడు జిల్లాలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు రెండోరోజూ కొనసాగడంతో ఈసీ 144 సెక్షన్ అమలుకు ఆదేశించింది. ఈ మేరకు జిల్లా పాలనాధికారి శివశంకర్ పోలీసు శాఖకు ఉత్తర్వులిచ్చారు. నరసరావుపేట లోక్‌సభ స్థానంతో పాటు నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి తదుపరి ఆదేశాలు జారీచేసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ముగ్గురికి మించి ఎక్కువ మంది గుమికూడొద్దని, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, అనుమానాస్పదంగా సంచరించకూడదని పోలీసు అధికారులు హెచ్చరించారు.

ఆర్టీసీలో త్వరలో 'డ్రైవర్ కమ్ కండక్టర్'

## పోస్టుల భర్తీ!

టీఎస్ ఆర్టీసీ త్వరలో 2వేల 'డ్రైవర్ కమ్ కండక్టర్' పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. వీటికి ఎంపికైన వారు డ్రైవర్‌తో పాటు కండక్టర్ డ్యూటీ కూడా చేయాల్సి ఉంటుందట. ఈ పోస్టుల వల్ల కండక్టర్ల రిక్రూట్‌మెంట్ అవసరం ఉండదని, దీంతో జీతాల భారం తగ్గుతుందని సంస్థ భావిస్తోందట. త్వరలోనే దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం కొన్ని సర్వీసుల్లో డ్రైవర్లే టికెట్లు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే.



## ములుగు జిల్లాలో అంగన్‌వాడి టీచర్ హత్య

ములుగు జిల్లాలో ఓ అంగన్‌వాడీ టీచర్ హత్యకు గురైంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపురంలోగల 3వ అంగన్ వాడి సెంటర్లో రడం సుజాత అనే మహిళ టీచర్ పనిచేస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం అమె కాటాపురం గ్రామ శివారులో ఓ చెట్టు కింద శవమై పడివుంది. ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.



## హాట్ లుక్‌లో జాన్వీ

ప్రస్తుతం ఉన్న యూత్ కి జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు.. ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్ తోనే ఆమె మిలియన్ల కొద్దీ అభిమానులని సొంతం చేసుకుంది. శ్రీదేవి కుమార్తె అనే బ్రాండ్ ఉన్న తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. బాలీవుడ్ లో నాలుగు పదులు వయసు దాటినప్పటికీ కొందరు హీరోయిన్లు కూడా గ్లామర్ తో నెట్టుకొచ్చేస్తున్నారు. అయితే జాన్వీ కపూర్ కూడా గ్లామర్ ఎంత ముఖ్యమో బాగా తెలుసు. అయితే ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్ లో వరుస చిత్రాలు చేస్తోంది. ప్రస్తుతం జాన్వీ రాజ్ కుమార్ రావు తో కలసి మిస్టర్ అండ్ మిసెస్ మహి అనే చిత్రంలో నటిస్తోంది. ఇది క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రియల్ లైఫ్ లవ్ స్టోరీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## రేపు చైనాకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

### రెండు రోజుల పర్యటన

రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన వ్లాదిమిర్ పుతిన్ ఈ టర్మ్‌లో తన తొలి విదేశీ పర్యటనలో చైనాలో చేయనున్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో పుతిన్ చైనాలో పర్యటించనున్నారని చైనా విదేశాంగ ఇప్పటికే ప్రకటించింది. గడిచిన ఎనిమిది నెలల కాలంలో పుతిన్ రష్యాలో పర్యటించడం ఇది రెండోసారి. రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నిక కాకముందు కూడా పుతిన్ చైనాలో పర్యటించారు. చైనా పర్యటనలో భాగంగా ఆ దేశ జీ జిన్‌పింగ్‌తో పుతిన్ సమావేశం కానున్నారు. ఇరు దేశాల నడుమ దౌత్య సంబంధాలపై వారు చర్చించనున్నారు. రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 75 ఏళ్లైన సందర్భంగా జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు పుతిన్ చైనాను సందర్శిస్తున్నారని రష్యా విదేశాంగ శాఖ తెలిపింది. కాగా, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతవారమే ఐరోపాలో అయిదు రోజుల పర్యటన ముగించుకొని వచ్చారు. ఐరోపాలో రష్యాకు సన్నిహితమైన సెర్బియా, హంగరీలనూ జిన్‌సింగ్ సందర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్‌తో జరిపిన చర్చల్లో రష్యాకు ఆయుధాలను కానీ, యుద్ధానికీ, పౌర ప్రయోజనాలకు రెండింటికీ ఉపకరించే సాధనాలను కానీ సరఫరా చేయబోమని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్

అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 97 పాయింట్లు పుంజుకొని 73,202 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 45 పాయింట్లు ఎగబాకి 22,262 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.49 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎం అండ్ ఎం, ఏషియన్ పెయింట్స్, సన్ ఫార్మా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.



## మణిపుర్ హింసతో నిరాశ్రయులుగా 67వేల మంది: ఐడీఎంసీ

గత ఏడాది జరిగిన మణిపుర్ హింసలో 67వేల మంది నిరాశ్రయులైనట్లు ఇంటర్నల్ డిస్‌ప్లేస్‌మెంట్ మానిటరింగ్ సెంటర్ వెల్లడించింది. 2018 తర్వాత అల్లర్ల కారణంగా దేశంలో ఈ స్థాయిలో నిరాశ్రయులు కావడం ఇదే తొలిసారని పేర్కొంది. నిరాశ్రయుల్లో కొందరు నాగాలాండ్, అస్సాం, మిజోరం రాష్ట్రాలకు వలస వెళ్లినట్లు తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా వరదలు, భూకంపాలు వంటి విపత్తులతో మరో 5.28లక్షల మంది నిరాశ్రయులు అయినట్లు తెలిపింది.



## 'న్యూస్ క్లిక్' ప్రబీర్ విడుదలకు సుప్రీం ఆదేశాలు

UAPA కేసులో జైలులో ఉన్న న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అతడి అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధమని పేర్కొంది. ప్రబీర్.. చైనా నుంచి నిధులు అందుకొని.. ఆ దేశ అనుకూల ప్రచారం చేస్తున్నారని 2023 ఆగస్టులో 'న్యూయార్క్ టైమ్స్'లో కథనం ప్రచురితం అయింది. దీంతో చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(UAPA) కింద కేసు నమోదైంది.




## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఇంటి ముందు

# బీజేపీ కార్యకర్తల ధర్నా

సీఎం నివాసంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌తో అనుచితంగా ప్రవర్తించిన కేసు మరింత ఊపందుకుంది. ఈ అంశంపై బీజేపీ నిరసనకు దిగింది. సీఎం కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చాంద్‌గి రామ్ అఖారా సమీపంలోని సీఎం నివాసానికి వెళ్లే రహదారిపై మహిళా కార్మికులు ధర్నా చేస్తున్నారు. ఈ ప్రదర్శనను బీజేపీ మహిళా మోర్చా నిర్వహిస్తోంది. కేజ్రీవాల్ నివాసం ముందు ఈ ప్రదర్శన జరిగింది. మహిళలు ఆప్ ఎంపీ స్వాతి మలివాల్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో పాటు సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేయాలని కూడా మహిళలు డిమాండ్ చేశారు. బీజేపీ మహిళా కార్యకర్తల చేతుల్లో అనేక రకాల పోస్టర్లు ఉన్నాయి. 'కేజ్రీవాల్ రాజీనామా', 'మహిళలను ఎవరు అవమానించినా ప్రభుత్వం పనిచేయదు' వంటి నినాదాలతో పాటు పలు నినాదాలు ఈ పోస్టర్లపై రాశారు. ఈ మహిళలు కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా నిరంతరం నినాదాలు చేస్తూనే ఉన్నారు. మహిళా కార్మికుల ఈ ప్రదర్శన గురించి ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ, 'ఢిల్లీలోని ఈ సోదరీమణులు తమ మరో సోదరి కోసం పోరాడటానికి.. ఆమెను గౌరవించటానికి వీధుల్లోకి వచ్చారు. ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ మహిళల భద్రత గురించి, తాను సురక్షితంగా లేడని, అది కూడా సీఎం నివాసంలో నిరంతరం మాట్లాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీ ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నారు. సీఎం నివాసంలో జరిగిన దాని వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. పోలీసులు విచారణ చేస్తే పెద్ద విషయాలు వెలుగులోకి వస్తాయి. ఈ విషయంపై బీజేపీ నేత, న్యూఢిల్లీ స్థానానికి చెందిన పార్టీ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్ మాట్లాడుతూ, 'ఈ అంశంపై అరవింద్ కేజ్రీవాల్ ఎందుకు మౌనంగా ఉన్నారు.. ఇప్పటి వరకు మీరు ఈ ఘటనను మాత్రమే ఖండించారు. ఇంతకీ అరవింద్ కేజ్రీవాల్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అరవింద్ కేజ్రీవాల్ తన సొంత పార్టీ మహిళలకు భద్రత కల్పించలేకపోతే, ఢిల్లీలోని మహిళల భద్రతకు ఎలా భరోసా ఇస్తారు? అని ప్రశ్నించారు. కాగా, స్వాతి మలివాల్ మాజీ భర్త నవీన్ జైహింద్ సీఎం సభలో స్వాతిపై కేజ్రీవాల్ ఓఎస్డీ బిభవ్ కుమార్ దాడి చేశాడని, ఆ విషయం సీఎంకు కూడా తెలుసంటూ పెద్ద ఎత్తున వాదనలు వినిపించారు. ఆప్ నేత సంజయ్ సింగ్ కెమెరా ముందు నటిస్తున్నారని, దాని గురించి తనకు అంతా తెలుసని ఆయన అన్నారు.


## తెలంగాణలో 10 రోజులు థియేటర్లు బంద్



టాలీవుడ్ లో ఈ సమ్మర్ కి సరైన సినిమా లేదని చెప్పాలి. బాక్సాఫీస్ వద్ద వరుస సినిమాలతో సందడి చేసే టాలీవుడ్ ఈ సమ్మర్ ను సరిగ్గా వినియోగించుకోవడం లో విఫలం అయ్యింది అని చెప్పాలి. సినిమాలు లేకపోవడం, ఉన్న సినిమాలకు ప్రేక్షకులు రాకపోవడం తో తెలంగాణ థియేటర్స్ యాజమాన్యం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శుక్రవారం నుండి పది రోజుల పాటు తెలంగాణ లో సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడనున్నాయి. సినిమాలు లేకపోవడం ప్రధాన కారణం. థియేటర్లు నడపడానికి భారం కావడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏ చిత్రం తో ఈ సింగిల్ స్క్రీన్ థియేటర్లు సాలిడ్ కమ్ బ్యాక్ ను ఇస్తాయో చూడాలి.

## స్తంభించిన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ప్రపంచ వ్యాప్తంగా స్తంభించిపోయాయి. దీంతో ఇండియాలోని ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, ముంబై, పట్నా వంటి నగరాల్లోనూ సేవలు నిలిచిపోయాయని డౌన్‌డిటెక్టర్ వెల్లడించింది. మరికొందరు యూజర్లకు ఎర్రర్ మెసేజ్, 'something went wrong' అని స్క్రీన్లపై కనిపించినట్లు పేర్కొంది.






## వైసీపీ వాళ్లు రాక్షసులుగా మారారు: లోకేశ్

ఓటమి భయంతో వైసీపీ నేతలు నరరూప రాక్షసులుగా మారారని టీడీపీ నేత నారా లోకేశ్ అన్నారు. టీడీపీకి ఓటు వేశారనే అనుమానంతో తిరుపతి జిల్లాలోని పెళ్లకూరుమిట్టకు చెందిన మహిళపై గర్భిణి అని చూడకుండా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నచ్చినట్లు ఓటు వేసే స్వేచ్ఛ లేకుండా చేసిన వైసీపీకి పతనం ఖాయమన్నారు. గర్భిణికి మెరుగైన వైద్యం అందించి నిందితులను అరెస్టు చేయాలని లోకేశ్ డిమాండ్ చేశారు.



## ఆ రోజు ముస్లిం స్నేహితులే అన్నం పెట్టేవారు

### ప్రధాని నరేంద్రమోదీ

తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించే మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ఈ సందర్భంగా న్యూస్ 18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. "నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యాను. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారు..? పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకోగలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను" అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు.

## రేపు మహారాష్ట్రకు చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు రేపు మహారాష్ట్రకు వెళ్లనున్నారు. కొల్హాపూర్ శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని ఆయన సందర్శించనున్నారు. రేపు మధ్యాహ్నం షిర్డీ సాయి బాబాను చంద్రబాబు దర్శించుకోనున్నారు.




# బికినీలో అనన్య పాండే

బాలీవుడ్ జీరో సైజ్ బ్యూటీ అనన్య పాండే లైగర్ డిజాస్టర్ తో ఫేడవుట్ అయిపోయింది. పూరి జగన్నాథ్ సినిమాతో స్టార్ హీరోయిన్ అవుతానని కలలు గన్న స్టార్ కిడ్ ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. మళ్లీ అవకాశాలు కూడా రావడం లేదు.బాలీవుడ్‌లో కొద్దిగా పేరు తెచ్చుకున్న అనన్య పాండే లైగర్ తో ఐరన్ లెగ్ హీరోయిన్ గా ముద్రవేసుకుంది. ప్రస్తుతం చేతిలో సినిమాలు లేకపోవడం, అవకాశాలు ఇచ్చే వాళ్లు లేక బీచ్ ల్లో మందేస్తూ , సిగరెట్లు తాగుతూ ఓ తిరుగుబోతులా మారిపోయింది.జీరో సైజ్ ఫిజిక్ తో ఆలియాభట్ లాగానే స్లిమ్ గా ఉండే ఈ బ్యూటీ సింగిల్ పీస్ డ్రెస్ లో థైస్ , ఎద భాగం చూపిస్తూ కుర్రాళ్లకు కిర్రాక్ పుట్టిస్తోంది. బీచ్ లో స్విమ్ సూట్స్, బికినీలతో దిగిన ఫోటోలు బాగా వైరల్ అవుతున్నాయి.ట్రెండ్ కు తగ్గట్టు ఫిట్ నెస్ మెయింటేన్ చేస్తూ.. జీరో సైజు నడుముతో.. క్యూట్ లుక్స్ తో హాట్ చాక్లెట్ లాంటి సొగసులను విందు చేస్తుంటుందీ బాలీవుడ్ బ్యూటీ. కుర్రాళ్లకు మత్తెక్కించే నాజూకు అందం అనన్య సొంతం.